మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ : ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, డిసెంబర్10 ప్రభాతవార్త: కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఇఫ్కో డైరెక్టర్ ఎం. దేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన దొంతి శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అలాగే రాయిన్‌పల్లి గ్రామానికి చెందిన ఈగ భిక్షపతి కరెంట్ షాక్‌తో మరణించాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండడం వలన పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన ఇద్దరికీ 2 లక్షల చొప్పున రెండు చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొంతి శ్రీను భార్య దొంతి యశోదకు, ఈగ భిక్షపతి భార్య ఈగ పుష్పమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండంత భరోసా అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే 2 లక్షల రూపాయల భీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ మండల రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, రాయిన్‌పల్లి సర్పంచి సిద్ధాగౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, నాయకులు చింతల నర్సింలు, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

శిశువును చూపుతున్న సిబ్బంది

మర్కుక్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి 108 సిబ్బంది పురుడు పోశారు. శుక్రవారం రాత్రి మర్కుక్ మండలం దామరకుంట గ్రామ శివారులో ఉన్న కోళ్ళఫారంలో పనిచేస్తున్న బీహార్‌కు చెందిన పింకీదేవి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువ య్యాయి. ఈ క్రమంలో అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ జోగు ఆరోగ్యం, పైలెట్ మండల స్వామిలు ఆ మహిళకు పురుడు పోయగా తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. మెరుగైన చికిత్స కోసం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బందిని మహిళ కుటుంబసభ్యులు అభినందించారు.

డిసిసి అధ్యక్షుడిగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్10 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నూతనంగా చేపట్టిన జిల్లా అధ్యక్షుల నియామకంలో మెదక్ జిల్లా అధ్యక్షుడిగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని రెండవసారి ఎంపిక చేయడం జరి గింది. మొదటిసారి 2019లో జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. 2018 అసెంబ్లీ, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయాక జిల్లాలో పార్టీ బాధ్యతలు చేపట్టిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో 5 ఎంపీపీ, 5 జెడ్పీటీసీ స్థానాలు గెలుపొందడం జరిగింది. పీసీసీ అధ్యక్షులుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్న సమయంలో ఆయన తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవం తంచేయడం జరిగింది. పీసీసీగా రేవంత్‌రెడ్డి ఎంపికలో జిల్లా అధ్యక్షుల నిర్ణయం కీలకమైన సమయంలో మెజారిటీ జిల్లా అధ్యక్షులు రేవంత్ పక్షాన నిల బడేలా చేశారు. అప్పటి నుండి రేవంత్‌రెడ్డికి, కంఠా రెడ్డి తిరుపతిరెడ్డికి సంబంధాలు మెరుగయ్యాయి. అలాగే సీఎం నియోజకవర్గం గజ్వేల్‌లో నిర్వహించిన సభ విజయవంతంలో కీలకంగా వ్యవహరిం చారు. అలాగే భారత్ జోడో యాత్ర మొత్తం తెలంగాణ లోనే మెదక్ జిల్లాలోనే అత్యధికంగా విజయ వంతం అవడంతో ఏకంగా ఏఐసీసీ నాయకులు ఠాగూర్, బోస్ రాజుల నుండి ప్రశంసలు అందుకున్నారు.

సిద్దిపేట డిసిసి అధ్యక్షుడిగా నర్సారెడ్డి నియామకం పట్ల

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త):

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా తూంకుంట నర్సారెడ్డికి రెండవసారి పదవి దక్కడం హర్షించదగ్గ విషయమని టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ పేర్కొన్నారు. శనివారం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నర్సారెడ్డికి మరోసారి అధ్యక్ష పదవి వరించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నర్సారెడ్డితోనే బలోపేతం అవుతుం దని, రానున్న ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాలకు గానూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు నర్సారెడ్డితో పాటు కార్యకర్తలం కృషి చేస్తామన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నర్సారెడ్డికి పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాహిద్‌ఖాన్, గుండు లక్ష్మణ్, మహంకాళి చంద్రయ్య, మల్లారెడ్డి, జిల్లా మల్లేశం, మహిపాల్, భారిఖాన్, స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్ పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలి

ఎస్పీ రమణకుమార్

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 10, ప్రభాతవార్త:

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించిన దేహదారుడ్య పోటీల్లో ప్రతిభ చాటి క్వాలిఫై అయిన అభ్యర్థులు ఫైనల్ పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ సూచించారు. సంగారెడ్డిలో కొనసాగుతున్న దేహదారుణ్య పోటీ పరీక్షలు శనివారంతో ముగిసాయి. మూడురోజులపాటు కొనసాగిన దేహదారుడ్య పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఫైనల్ పరీక్షలకు సిద్ధం కావాలని, ఉద్యోగాలు సంపాదించి పోలీసు శాఖకు తమవంతు సహకారం అందించాలని సూచించారు. మూడవ రోజైన శనివారం నిర్వహించిన దేహదారుడ్య పోటీల్లో 364మంది పోటీల్లో ప్రతిభ చాటగా 256 మంది డిస్ క్వాలిఫై అయినట్లు ఎస్పీ రమణకుమార్ ప్రకటించారు. ఉత్తీర్ణతలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారన్నారు. దళారుల ఉచ్చులో అభ్యర్థులు పడవద్దని, ఉద్యోగాలు ఇప్పిస్తాం, మాకు అధికారులందరు తెలుసని మాయ మాటల చెబుతారని, వారి మాటలను పట్టించుకోకుండా తమ ప్రతిభపై నమ్మకంతో ముందుకు సాగాలన్నారు. సిసి కెమెరాల నిఘాలో దేహదారుడ్య పరీక్షలు నిర్వహించారని, అక్రమాలకు ఆస్కారం లేదని గుర్తు చేశారు. ఉద్యోగ సంపాదనలో అక్రమాలకు పాల్పడితే భవిష్యత్తులో అయినా వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఎస్పి రమణకుమార్ హెచ్చరించారు.

ప్రతిష్టాత్మక ట్రోఫీకి ఎంపికైన సిద్దిపేట క్రీడాకారుడు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారుడు ప్రతిష్టాత్మక ట్రోఫీకి ఎంపికయ్యారు. సిద్దిపేటకు చెందిన ఎం.సిరిల్ డాల్సన్ గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలో ఈనెల 11 నుంచి జరిగే విజయ్ మర్చంట్ ట్రోఫీలో పాల్గొననున్నారు. 9వ తరగతి చదువుతున్న సిరిల్ డాల్సన్ అండర్16 విభాగంలో రాష్ట్ర జట్టులో సభ్యుడిగా భాగస్వామ్యం వహించనున్నారు. గత నెల హైదారాబాద్ హెచ్‌సిఎ అధ్వర్యంలో 10,11వ తేదీల్లో ఎంపిక ప్రక్రియ చేపట్టగా జిల్లానుంచి ఎంపికయ్యారు. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేకచొరవతో సిద్దిపేట క్రీడారంగంలో అద్భుతంగా ప్రగతి సాధిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో సిద్దిపేట క్రికెట్ మైదానంను తీర్చిదిద్దిన ఘనత మంత్రికే దక్కింది. మంత్రి ప్రోత్సాహంతో సిద్దిపేట ప్రాంత క్రీడాకారులు రంజి స్థాయి వరకు నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్నారు. తనదైన టాలెంట్‌తో అల్ రౌండర్‌గా ప్రత్యేక చాటిన సిరిల్ డాల్సన్ అంతరాష్ట్ర మ్యాచ్లకు ఎంపిం చేయడం జరిగిందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా సిరిల్ డాల్సన్‌ను మంత్రి హరీష్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, జమ్ముకాన్, సామలేటీ మహేష్, విజయ్, మాజీద్, బాబు, మధు తదితరులు అభినందించారు.

హైకోర్టు స్టే-ఆనందంలో రైతన్నలు

జిన్నారం, డిసెంబరు 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సర్వే నంబరు 1, 376లోని భూములపై హైకోర్టు స్టే ఇవ్వడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. హైకోర్టు స్టే ఇచ్చినట్లు తెలుసుకున్న రైతులు అఖిలపక్షం నాయకులతో కలిసి బాణాసంచ కాలుస్తూ తీపిని తినిపించుకున్నారు. రైతుల భూములపై ప్రభుత్వం కబ్జా చేసుకునేందుకు కుట్రలు పన్నడంతో అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కేసును పరిశీలించిన హైకోర్టు స్టేఇచ్చిందని అఖిల పక్షం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, రైతులు పూలమాలలువేసి సంబరాలు చేసుకున్నారు. హైకోర్టు జారీచేసిన స్టేపత్రాన్ని తహసీల్దార్‌కు, పోలీసు ఠాణాలో అధికారులకు అందచేశారు. రైతులపక్షాననిలిచిన అఖిలపక్షం నాయకులు, కాటా శ్రీనివాస్‌గౌడ్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు స్టే జారీ చేసేలా వాదించిన న్యాయవాది రమేష్‌సింగ్‌కు, న్యాయవాది బృందానికి రైతులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌గౌడ్, బిజెపి నాయకులు ఎడ్ల రమేష్, మండల పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, నర్సింగ రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు పుట్టి భాస్కర్ పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పరిధి ప్రాంతంలో జోరుగా సాగుతున్న పనులు, గౌరవెల్లి ప్రాజెక్టు పరిధి ప్రాంతంలో మోహరించిన పోలీసు బలగాలు

పోలీసుల పహారా మధ్య చురుకుగా కొనసాగుతున్న గౌరవెల్లి ప్రాజెక్టు పనులు

హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త

మెట్ట ప్రాంతాలకు జలవనరులు ఇచ్చేందుకు హుస్నాబాద్ ప్రాంతంలోని అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పోలీసు బలగాల మోహరింపు నీడన చకాచకా జోరుగా సాగుతున్నాయి. ముందుగా కుందన్‌వానిపల్లి రహదారి మూసివేత పనులను ప్రారంభించిన పనులు వేగంగా సాగుతున్నాయి. హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్, అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్, కోహెడ ఎస్ఐ నరేందర్‌రెడ్డిలు అక్కడే మకాంవేసి బందోబస్తు పనులను పర్యవేక్షిస్తున్నారు. భారీగా పోలీసులను గౌరవెల్లి ప్రాజెక్టు ప్రాంతానికి రప్పించి పనులను వేగంగా సాగేలా పోలీస్‌శాఖ అక్కడే మకాం వేసి రైతాంగం ఎవరూ అడ్డుకునే పరిస్థితి లేకుండా పోలీసులు శ్రమిస్తున్నారు, ఇదిలా ఉండగా ప్రాజెక్టు పనుల విషయంలో నిర్వాసిత రైతాంగం మనసులోని కోరికలను నెరవేర్చకుండా రైతులను విభజించి పాలించే అనే రీతిన ప్రభుత్వం ఎత్తుగడలు వేసి మాలో రైతులనే చీల్చి కొందరికి పరహారం అందించి మా ఐక్యతను దెబ్బకొట్టేలా వ్యవహరిస్తోందని మా గుడాటిపల్లి బాట పూడ్చే సమయం వచ్చేవరకు తాము ఇంకా వేచి చూసే ధోరణిలో ప్రశాంతంగానే ఉంటామని గుడాటిపల్లి రహదారి వద్దకు వచ్చిన సమయంలో తమ రైతులు ఊరుకునే పరిస్థితి ఉండకపోవచ్చని నిర్వాసిత రైతు, గుడాటిపల్లి గ్రామ సర్పంచ్ బద్దం రాజారెడ్డి అంటున్నారు.

మాట్లాడుతున్న గడిపె మల్లేష్

పెరిగిన ధరలకు అనుగుణంగా సాయం పెంచాలి

-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఉపాధి అవకాశాలు లేక, ప్రభుత్వం నుండి అండ్లు ఇండ్ల స్థలాలు మంజూరు కాక అద్దెకు ఉంటూ అద్దె చెల్లించ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని రెండవ వార్డులో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారానికి పేదలకు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్‌రూంల మంజూరి కోసం పెరిగిన ధరలకు అనుగుణంగా స్వంత స్థలం ఉన్న వారికి ఇండ్ల నిర్మాణానికి రూ 5లక్షలు మంజూరు చేయడంతో పాటు రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పూర్తికి రూ 3లక్షలు కేటాయించి పేదలకు సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, నాయకులు జనగాం రాజ్‌కుమార్, స్వాతి, మల్లారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రబీ విత్తనాలు విత్తుకుంటున్న రైతులు

న్యాల్‌కల్, డిసెంబరు 10, ప్రభాతవార్త: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు చేతికి రావడం, వ్యవసాయంలో సాగు నీరు అందుబాటులో ఉన్న అన్నదాతలు రబీ పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు పత్తి పంటను తీసేసుకున్నారు. పంట దిగుబడి బాగుండటంతోపాటు ధర ఆశాజనకంగా ఉండటంతో రైతుల కళ్లలో ఆనందం కానవస్తోందని చెప్పవచ్చు. సాగు నీరు అందించే అవకాశాలు ఉన్న రైతులు రబీలో భాగంగా శనగ, కుసుమ, జొన్న పంటలను సాగు చేసుకునేందుకు విత్తనాలను విత్తుకుంటున్నారు. పంటల సాగుకు ప్రభుత్వం తమ వంతుగా సకాలంలో చేయుత అందించాలని, వ్యవసాయ అధికారులు పంటల అధిక దిగుబడికి తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఉండాలని మండల రైతులు సూచిస్తున్నారు.

న్యాల్‌కల్‌లో రబీ విత్తనాలు విత్తుకుంటున్న రైతులు

మాట్లాడుతున్న ఎఐఎస్‌బి నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం తప్పదు

ఎఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

విదా ్యరంగ సమస్యలు పరిష్కారించకుంటే కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం తప్పదని ఎఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన ఎఐఎస్‌బి ముఖ్య నాయకుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న సాల్కర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకవచ్చి విద్య కేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారులు స్వయం ప్రతిపత్తిని తగ్గిస్తూ విద్యను కాషాయకరణ, వ్యాపారికరణ చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. దేశంలో విదేశీ యూనివర్శిటీలు, రాష్ట్రంలో కార్పోరేట్ విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు వెంటనే మధ్యాహ్నా భోజనం అమలు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్‌బి నాయకులు పుల్లని వేణు, కొంగ ప్రశాంత్, మనోహర్, హరికృష్ణ, రాజు, అఖిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మ భూమన్న మృతి బాధాకరం : ఎంపి

గజ్వేల్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే దళిత సంఘం నాయకులు తుమ్మ భూమన్న మృతి బాధాకరమని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తుమ్మ భూమన్న నివాసానికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేలా కృషి చేస్తామన్నారు. భూమన్న టిఆర్ఎస్ పార్టీలో సైతం క్రియాశీలకంగా పనిచేశారని, ప్రతి సమావేశాలు టిఆర్ఎస్‌కు మద్దతు పలికే విధంగా చేశారన్నారు. నిరంతరం దళితుల శ్రేయస్సు కోసం ఆలోచించే భూమన్న ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. పరామర్శించిన వారిలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మద్ది రాజిరెడ్డి, తుమ్మ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

భూమన్న కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా 5వ మహాసభల సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో కే అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారీ ర్యాలీని స్థానిక రాజీవ్ పార్క్ నుండి అంబేద్కర్ భవన్ వరకు నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసే ప్రయత్నం అటు కేంద్ర ప్రభుత్వం న్యూఎడ్యూకేషన్ పాలసీ రాష్ట్ర ప్రభుత్వం న్యూఎడ్యూకేషన్ పాలసీ-2020 తీసుకొస్తూ చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల కొరతను తీర్చకుంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కుంటుపరిచే ప్రయత్నం చేస్తుందని వాపోయారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యవకర్త టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య, జిల్లా అధ్యక్షులు కే అశోక్, ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జ్ఞానమంజరి, అమరేశ్వరి, జె కాశీనాథ్, సుదర్శన్, జిల్లా కార్యదర్శి డి సాయితేజ, ఎం.నరసయ్య, శ్యామ్, నరేష్, కృష్ణమూర్తి, అనురాధ, సిహెచ్ కృష్ణంరాజు, చందర్ రాథోడ్, నాయకులు ఎం విజయనంద్, సింహాచలం, హరిసింగ్, జ్యోతిలింగం, దేవేందర్, సురేష్, శ్యాంప్రసాద్, సంతోష్ కుమార్, కృష్ణమూర్తి ఏం సుచరిత, సర్దార్, జ్యోతి, స్వప్న, అరుణ, పూలమ్మ పాల్గొన్నారు.

టిఎస్‌యుటిఎఫ్ మహాసభల్లో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

టిఆర్ఎస్ హయాంలోనే తండాల అభివృద్ధి

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఆయా తండాలకు 18 బి.టి. రోడ్ల నిర్మాణానికి గాను రూ.16.08 కోట్ల నిధులు మంజూరయ్యాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం ఏర్పాడిన తర్వాతనే గిరిజనుల కొరకు నిధులు కేటాయించి ప్రతి తండాకు పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదే అన్నారు. తెలంగాణ రాష్ట్రం తర్వాత తండాలకు రూ.10 కోట్లతో మొదటి విడతో ఆయా తండాలకు రోడ్లు వేసి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మలిదశలో రూ.30.75 కోట్లతో తండా లకు రోడ్లు వేశామని అన్నారు. తెరాస ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది సంవత్సరాల కాలంలోనే నారాయణఖేడ్ ప్రాంతం రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మంచినీటి సరఫరా తదితర అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో 54 తండాలకు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదే అన్నారు. ప్రతి గిరిజన తండాకు మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీటిని అందిస్తున్నామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులకు ఓటు బ్యాంకుగానే వాడుకున్నారని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సిఎం కేసీఆర్ గిరిజనుల కొరకు ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్ అమలు చేశామరని వారన్నారు. తెరాస ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆన్ని విధాలుగా ఆదుకుంటుంటన్నారు. ఈ కార్యక్రమం లో తెరాస నాయకులు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప దేవాలయ నిర్మాణ పనులను పరిశీలన

ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అశోక్‌గౌడ్ స్వామి

నర్సాపూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త : నర్సాపూర్ హైదరాబాద్ ప్రధానరోడ్డులోని పందివాగు సమీపంలోని అటవీ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయాన్ని శనివారం టిఆర్ఎస్ నేత, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్‌స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో నడుస్తున్న పనులపై కాంట్రాక్టర్‌కు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అధునాతనంగా అన్నిహంగులతో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు.

ఏడిప్పల్ వద్ద ప్రమాదానికి గురైన కారు, మృతి చెందిన నరసమ్మ

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మెదక్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి పల్టీకొట్టగా కారులో ప్రయాణిస్తున్న మహిళా మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండల పరిధిలోని ఏడిప్పల్ వద్ద శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సుభాష్ గౌడ్ కథనం ప్రకారం అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కృష్ణ, తల్లి నరసమ్మ(46), భార్య సౌందర్య, కూతురు శ్రీనిత్యతోకలిసి ఉదయం కారులో నార్సింగ్ నుండి చేగుంట మీదుగా మెదక్ వెళ్తున్నారు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న కారు ఏడిప్పల్ వద్దకు రాగానే అదుపు తప్పి పల్టి కోట్టింది. అతి వేగంగా కారు వెళ్లడంతో వెనుకడోరు తెరుచుకోని వెనకాల కూర్చున్న నరసమ్మపై కారు పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. వాహన చోదకుడు కృష్ణ, సౌందర్య, శ్రీనిత్యలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చెరుకుని క్షతగాత్రులను అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించామని, అతివేగం, అజాత్ర వల్లే ప్రమాదం జరిగిందని, ఫిర్యాదు అందిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మెదక్ అర్బన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త: అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మ

బిజెపికి ప్రత్యామ్నాయం బిఆర్ఎస్‌పార్టీ

ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన టిఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్‌దూత్,అశీష్‌కుమార్‌యాదవ్‌లు

గోషామహల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త: దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ పార్టీ యే అని టిఆర్ఎస్ నాయకులు, గోషామహల్ నియోజకవర్గం టిఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్ ప్రేమ్‌కుమార్ దూత్, టిఆర్ఎస్ నాయకులు అశీష్‌కుమార్ యాదవ్‌లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ జాతీయ పార్టీని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా ప్రేమ్‌కుమార్ దూత్, అశీష్‌కుమార్ యాదవ్‌లు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగుకోట్ల తెలంగాణప్రజల అకాంక్షను నెరవేర్చిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, జాతీయ రాజకీయాలను శాసించేందుకు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. బిజెపిని ఢీకోట్టే ఏకైక పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్‌పార్టీ అన్నారు. దేశ రాజకీయాల్లో కెసిఆర్ ప్రధాన పాత్ర పోషించడం ఖాయమన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘన ప్రమాదకరం

నిరుపేద మహిళలలకు బ్లాంకెట్స్ పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

సైఫాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త: మానవ హక్కులు అమలు జరిగినప్పుడే ప్రపంచంలో శాంతి భద్రతలు అమలులో కొనసాగుతాయని ఎమ్మెల్యే ముఠా గోపాల్ చెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే ప్రమాదం ఎర్పడుగుతుందని ప్రపంచంలో ఏక్కడైన అశాంతి తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు మానవ హక్కుల అమలు కోసం కృషి చేయాల ని పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నాడిక్కడ జాతీయ మానవ హక్కుల, సామాజిక న్యాయ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు బ్లాంకెట్స్ ఉచితంగా పంపిణి చేసిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో మానవ హక్కులు అమలు జరుగుతున్నాయని అందువల్లనే శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని స్పష్టం చేశారు. మానవ హక్కుల అమలుకు సిఎం కెసిఆర్ ప్రాధాన్యత కల్పిస్తున్నారని ప్రతి ఒక్కరు మానవ హక్కులపై అవగాహన పెంపోందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎ.విజయ్ కుమార్, డాక్టర్ కిషన్‌శ్రీకాంత్, సంఘం రాష్ట్ర ఛైర్మన్‌లు డా.సుక్కాడానియేల్, డా.బి.సర్వేందర్, వేణుమాధవ్, శీలం సరస్వతి, అశ్విని రెబెకా తదితరలు పాల్గొన్నారు.

అడ్డగుట్టను అభివృద్ధిలో ప్రగతి పథంలో నడిపించేందుకు చర్యలు

కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్

తుకారాంగేట్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట,డిసెంబర్ 10 ప్రభాతవార్త: అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో అడ్డగుట్ట డివిజన్‌ను అభివృద్ధి లో ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శనివారం తుకారాంగేట్ రియోపాయింట్ వద్ద లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను దశాల వారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి ఏఈ శ్రవంతి, టిఆర్ఎస్ నాయకులు నక్క మధు, వై.సత్తయ్య గౌడ్, ఎల్లయ్య, పొన్నాలరాజు, అమర్, మహ్మద్, మల్లేశ్, శివ శంకర్, నర్సింగ్, శ్రీరామ్ నాయక్, మోహన్, దేవయ్య, ప్రవీణ్, నరేశ్, మహేశ్వరీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం 65ఏళ్ల ఉద్యమ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త: కల్లుగీత కార్మిక సంఘం 65ఏళ్ళ ఉద్యమ యాత్ర కార్యక్రమం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ వివరించారు. 13న జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసులు,క్రీడల శాఖమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ హాజరావుతారని వివరించారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ కార్యక్రమానికి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. 1957లో గార్లలో మొదటి రాష్ట్ర మహాసభ జరుపుకుని 65 సంవత్సరాలవుతున్న సందర్భంగా నాటి నుంచి నేటివరకు సంఘం చేసిన పోరాటాలు సాధించిన విజయాలు నెమరవేసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని, సంఘంలో పనిచేసే అమరులైన వారి కుటుంబాలకు ఆత్మీయంగా సత్కరించడంతో పాటు నూతన రాష్ట్ర కమిటీ అభినందన కార్యక్రమం, సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృష్ణస్వామి, మోదుగుపూలు ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు, సోషల్‌మీడియా అడ్వైజర్ గర్వందుల రాజు పెద్ది రాణాప్రతాప్, శినంగారం రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

కల్లూరి భాస్కరం వ్యాసాల సంకలనం

"గాంధీత్వ నుంచి హిందుత్వ దాకా "పుస్తకావిష్కరణ

హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త: కల్లూరి భాస్కరం వ్యాసాల సంకలనం " గాంధీత్వం నుంచి హిందుత్వ దాకా "పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆవిష్కరణ సభకు బుక్ రీడర్స్ క్లబ్ వ్యవస్థాపకులు శ్రీశైల్‌రెడ్డి అధ్యతవహించగా గౌరవ అతిథులుగా సీనియర్ పాత్రికా రచయిత రామచంద్రమూర్తి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, సీనియర్ పాత్రికేయులు కే.శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా రామచంద్రమూర్తి పుస్తకాన్ని ఆవిష్కరించగా ..టంకటాల అశోక్ పుస్తకాన్ని గూర్చి వివరించారు. అనంతరం రచయిత కల్లూరి భాస్కరం మాట్లాడుతూ భారతదేశంలో ఉపనిషత్తుల కాలంలో డిబెట్లు జరిగేవని ..అవి ఏకపక్షంగా ఉండేవన్నారు. ఇప్పుడూ అదే జరుగుతుందని ..కానీ భావజాలంపైన డిబెట్ పజరుగుతుందని దీన్నే ఈపుస్తకంలో పొందుపరచానని తెలిపారు. అయితే ఇప్పుడు జరుగుతున్న చర్చలను ఒక్కో కోణంలో చూసే అవకాశం ఉందన్నారు.

వినియోగదారులు కొత్త బిల్లింగ్ పద్ధతికి సహకరించండి

రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డిఇ పి.రత్నాకర్‌రావు

చార్మినార్, డిసెంబరు 10 ప్రభాతవార్త : విద్యుత్ వినియోగ దారులు కొత్త బిల్లింగ్ పద్ధతికి సహకరించి విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డిఇ పి.రత్నాకర్‌రావు కోరారు. బిల్లింగ్ జారీ ప్రక్రియ కొత్త ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ సంస్థ ముందుకు వెళ్తున్నదని ఆయన తెలిపారు.శనివారం శివరాంపల్లి విద్యుత్ కార్యాలయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ పాత బిల్లింగ్ ప్రక్రియ వల్ల అటు వినియోగదారులకు,ఇటు విద్యుత్ సంస్థలకు కొన్ని ఇబ్బందులతో పాటు నష్టం జ రుగుతుందోనని తెలిపారు.యాజమాన్యం ఆధునిక సాంకేతి క పరిజ్ఞానంతో కొత్త బిల్లింగ్ ప్రక్రియను కొనసాగించాలని నిర్ణయించిందని,అందు కోసం విద్యుత్ వినియోగదారులు అన్ని విధాల సహకరించాలని ఆయన కోరారు.పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను వినియోగదారులు వెంటనే చెల్లించాలని లేనిచో నోటీసులు ఇవ్వకుండానే విద్యుత్ కనెక్షన్లు కట్ చేయటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని డిఇ రత్నాకర్‌రావు విజ్ఞప్తి చేశారు.

టిఎస్ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రెండు రోజుల రాష్ట్ర తృతీయ మహాసభలు ప్రారంభం

చిక్కడపల్లి, డిసెంబరు 10ప్రభాతవార్త: ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు విద్యుత్తు బస్సులను ప్రవేశపెట్టాలనే ఆలోచన ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆలిండియా రోడ్స్‌ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(ఢిల్లీ) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. టిఎస్ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రెండు రోజుల రాష్ట్ర తృతీయ మహాసభలు శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమయ్యాయి. టిఎస్ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.రాంచందర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలకుముఖ్యఅతిథిగా ఆలిండియా రోడ్స్‌ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(ఢిల్లీ) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పాల్గొనగా వక్తలుగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఎస్‌డబ్ల్యుఎఫ్ ఎపి విభాగం ప్రధాన కార్యదర్శి సిహెచ్.సుందరయ్య, టిఎస్ఆర్‌టిసి కార్మికపరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి పాల్గొనగా నివేదికను టిఎస్ఆర్‌టిసి ప్రధాన కార్యదర్శి విఎస్.రావుప్రవేశపెట్టారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం

డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కాలేరు వెంకటేష్, దూసరి లవణ్యశ్రీనివాస్‌గౌడ్

సైఫాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని నేహ్రూనగర్ అల్మారిగల్లిలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన పైప్‌లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంటకేష్, కార్పోరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున ఎత్తున పాల్గొన్నారు.

పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు : ఎమ్మెల్యే సాయన్న

మెరుగైన వైద్యానికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 10 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు మృత్యువాత పడకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు మంజూరైన 21.45 లక్షల రూపాయల చెక్కులను శనివారం ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, సదానంద్ గౌడ్, తేజ్‌పాల్, అజయ్, భాస్కర్ ముదిరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభను కలిగి ఉండాలి

జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న గోల్కొండ డిప్యూటి డిఈవో బానోతు వెంకటేశ్వర్లు

మెహిదీపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త : విధ్యార్థులు చదువుతో పాటు వివిధ సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో కూడా భాగం కావాలని టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ సుంకరి శ్రీనివాస్‌రావు అన్నారు. గుడిమల్కాపూర్‌లోని న్యూ ఈడెన్ హైస్కూల్ కల్చరల్, స్పోర్ట్స్ మీట్‌ను పురస్కరించుకుని తాళ్ళగడ్డ లోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాలు విధ్యార్థులను ఉత్సాహపరిచేలా ఇలాంటి కార్యమ్రాలు నిర్వహించాలన్నారు. విధ్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభను కలిగి ఉండలన్నారు. గోల్కొండ డిప్యూటి డిఈఓ బానోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత మారిన కాలానికి అనుగుణంగా విధ్యార్థులను విధ్యా భోధనలతో పాటు సామాజిక సృహ, నూతన అవకాశాలను అందిపుచ్చుకోవడం వంటి రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.గాలయ్య, డైరెక్టర్ శశిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్‌లో క్రిస్మస్ ఉత్సవాలు

సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్‌లో క్రిస్టమస్ ఉత్సవాలు

చార్మినార్,డిసెంబరు 10 ప్రభాతవార్త : పాతబస్తీ జహనుమాలోని సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్‌లో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో బ్రదర్ యేసు ప్రభహరణ్,సెయింట్ మార్క్స్ బాయిస్ టౌన్ హైస్కూల్ డైరెక్టర్ బ్రదర్ శౌరెడ్డి,బ్రదర్ జయబాలన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వైభవంగా ఉస్తాద్ గులాం అలీఖాన్ జాతీయ సంగీత నృత్యోత్సవాలు

నాంపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త : సంగీతాంజలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత సంగీతజ్ఞుడు ఉస్తాద్ బడే గులామ్ అలీఖాన్ స్మృత్యర్థం ప్రతీయేటా నిర్వహిస్తున్న రెండురోజుల ఉస్తాద్ గులాం అలీఖాన్ జాతీయ సంగీత, నృత్యోత్సవాలు శనివారం భారతీయ విద్యాభవన్‌లో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆటిజంతో బాధపడే చిన్నారులకు చేయూతనివ్వడానికి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో ఈరోజు ప్రపంచ ప్రఖ్యాత గాయని పద్మభూషణ్ బేగం సర్వీస్ సుల్తానా గాత్రకచ్చేరి ఆహుతులకు వీనులవిందు కావించింది. రెండవ రోజు రేపు మరో ప్రసిద్ధ గాయకుడు పద్మ భూష ణ్ పండిట్ అజయ్ చక్రవర్తి గాత్ర కచ్చేరి జరుగనుంది. ఈ సం దర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు మధ్యాహ్నం రవీంద్ర భారతి లోని ప్రివ్యూథియేటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంగీతాంజలి ఫౌండేషన్ ఛైర్మన్ అభిజిత్ బట్టాచార్య డా. అనిల్‌కుంద్రా, పండిట్ అజయ్ చక్రవర్తి కలిసి మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ఉస్తాద్ గులాం అలీఖాన్ స్మృత్యర్థం ప్రతీయేటా ప్రఖ్యాత కళాకారులతో జాతీయ సంగీత నృత్యోత్సవాలను నిర్వహించడం గర్వంగా ఉందని, ఈ సంవత్సర ఉత్సవాలను ఆజిటం పిల్లల సహాయార్థం నిర్వహిస్తూ వచ్చిన మొత్తాన్ని ఆటిజం ఆశ్రమానికి సహాయంగా అందిస్తున్నట్లు తెలిపారు.

సతీష్‌చందర్ రచనలు

'సి ఫర్ క్యాస్ట్' పుస్తకం ఆవిష్కరణ

సైఫాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త: సినీయర్ జర్నలిస్టు, ప్రముఖ రచయిత సతీష్‌చందర్ రచించిన 'సి ఫర్ క్యాస్ట్' అనే పుస్తకాన్ని రాత్రి రవీంద్ర భారతిలో తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ విజయభారతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్‌చందర్ మాట్లాడుతూ ఇదొక చరిత్రాత్మకమైన పుస్తకమని, కుల, మతం లేని సమాజానికి దారి చూపిస్తుందని చెప్పారు. ఈ దేశంలో కులం, మతం లేకుండా పోవాలనే అనుకునే వారికి దేశంలో 32 ఏళ్ళుగా జరిగిన అన్ని ఘటనలను అబ్జర్వ్ చేసి రాసిన ఈ పుస్తకం ఎంతో ఆదర్శదాయకమైనదన్నారు. మనిషి పుట్టిన నాటి నుంచి చనిపోయేంతవరకు ఎదుర్కొనే అన్ని రకాల వివక్షతలను ఈ పుస్తకంలో వివరించామని చెప్పారు. అంబేద్కర్ చేతిలో ఉన్న పుస్తకంలాంటిదే ఈ పుస్తకమన్నారు. కులం, మతాలపైన యుద్ధం చేయాల్సిందేని ఇందుకు మార్గదర్శి ఈ పుస్తకమేనని చెప్పారు. ఈ పుస్తకాన్ని అవిష్కరించిన విజయభారతి మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని అవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. నారాయణపేట ఎస్పీ చేతన మాట్లాడుతూ అంబేద్కర్ రచనల తరువాత చాలా మందిని ప్రభావితం చేసే రచనలు చేసిన వ్యక్తి సతీష్‌చందర్ అని తెలిపారు. నేడు కులం గురించి మాట్లాడుకోవడమనేది కొంత మందికి గౌరవం, మరికొంతమందికి భయం అని సమాజంలో ఉన్న అనేక భేదాల వల్లే ఈ పరిస్థితికి కారణమన్నారు.

సింగిడి సంస్థ కళలలకు నిలయంగా మారింది

సైఫాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త: ఢిల్లీకి చెందిన ప్రముఖ నర్తకి మర్యాద కుల్‌శ్రేష్ట (మాయా) కథక్ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అమితంగా అకట్టుకున్నది. సింగిడి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో 4వ సింగిడి పురస్కారాల ప్రదానోత్సవం రవీంద్రభారతిలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె చేసిన నృత్యం అద్భుతంగా ఉందని ప్రేక్షకులు ప్రసంసలు కురిపించారు. బసవతారకం ఇండో అమెకన్ క్యాన్సర్ ఆసుపత్రి అనుబంధ సంస్థ ఇండో అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు జాతీయ సమైక్యత, సమగ్రతను చాటుతూ పలు ప్రదర్శనలు చేశారు. ఈ సభలో తెలంగాణన సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ దీపికారెడ్డి, తెలంగాణ భాషా సాంస్క్రృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు మాట్లాడుతూ సింగిడి సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. సింగిడి సంస్థ కళలకు నిలయంగా మారిందన్నారు. అనంతరం నిర్వహకులు విశ్వకర్మ, సింగిడి అంతర్జాతీయ గౌరవ అధ్యక్షుడు నారాయణస్వామి, సన్యాసి, కిషోర్, విశ్వేశ్వర్ కల్లల పాల్గొన్నారు.

ప్రైవేట్‌రంగంలో వికలాంగులకు రిజర్వేషన్లు తప్పనిసరిగా ఉండాలి

కార్యక్రమంలో పి.ఉమ్మర్ ఖాన్, డాక్టర్ భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు హక్కుల గురించి మాట్లాడుతారని, కాని బాధ్యతల గురించి ఎవరూ మాట్లాడేవారి ఎవరూ లేరని వికలాంగుల పిల్లల హెలెన్ కెల్లర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రీసర్చ్ అండ్ రిహాబిలిటేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ పి.ఉమ్మర్ ఖాన్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా 'భారతదేశంలో వికలాంగుల మానవహక్కుల, విధానాలు-పద్ధతులు' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ నేడున్న పరిస్థితిలో చాలా మంది విద్యావంతులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకపోవడం బాధాకరమని అన్నారు. దేశంలో 80 నుంచి 90శాతం మంది వికలాంగులు తమ వైకల్యాలు ఉన్నా ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చి ఓటింగ్‌లో పాల్గొంటున్నారని పటాన్ ఉమర్ ఖాన్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 'భారతదేశంలో వికలాంగుల మానవహక్కులు, విధానాలు, పద్ధతులు' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. జాతీయ పౌష్టికాహారా సంస్థ బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ జి.భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలోని ప్రతి విషయంలోనూ వికలాంగుల పట్ల వివక్షకు కొనసాగుతోందని, ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన ర్యాంపులు వికలాంగులకు పెద్దగా ఉపయోపడడంలేదని అన్నారు.

ఎదుటివారికి సహాయ పడితేనే జీవితానికి అర్థం పరమార్థం : డా. కె.వి.రమణాచారి

పేద బ్రాహ్మణ మహిళలకు నిత్యావసర కెవిఆర్‌కిట్స్, దుప్పట్లు పంపిణీచేస్తున్న రమణాచారి

రవీంద్రభారతి, డిసెంబరు 10 ప్రభాతవార్త : గడ్డి బతుకుతుంది గొడ్డు బతుకుతుంది, మనిషీ జీవిస్తాడు కానీ మనకున్నంతలో ఎదుటి వారికి ఏదో ఒక విధంగా మేలుకలిగేలా సహాయపడితేనే ఈ సృష్టిలో భగవంతుడు మనకు ఇచ్చిన మహోన్నతమైన మానవ జన్మకు అర్థం పరమార్థమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి అన్నారు. నేటికీ అర్చకులు, బ్రాహ్మణులు ప్రతీరోజూ సంభావన రాకపోతే తులసీ తీర్థంతో ఆయన, మంచి తీర్థంతో ఆమె కుటుంబాలను ఈడ్చుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తపరుస్తూ కుటుంబానికి మార్గదర్శకులుగా ఉంటూ సేవలందించే మహిళలకు సహాయమందించాలన్న సదుద్దేశంతో రవికిరణ్, బ్రాహ్మణ సేవావాహిని మహిళా విభాగం సహకారంతో గత 1600రోజులుగా భరత్ ఎంతో సేవాభావంతో నిర్వహిస్తున్న యజ్ఞతుల్యమైన ఈ కార్యక్రమంలో వందకుపైగా పేదబ్రాహ్మణ మహిళలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లను ముఖ్యఅతిథి డా. కె.వి.రమణాచారి బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ, సత్యనారాయణ, భరత్, రవికిరణ్, రాధమ్మ, లక్ష్మణాచారి తదితర అతిథుల చేతులమీదుగా రెడ్‌హిల్స్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వాహకుడు భరత్ సహకారంతో తయారు చేయించిన నిత్యావసర వస్తువుల కెవిఆర్ కిట్స్, దుప్పట్లు శనివారం ఉదయం పంపిణీచేస్తూ సమాజంలోని పేదవారి కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవామూర్తులకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయని రమణాచారి అభయమిచ్చారు. ఏదియేమైనా బ్రాహ్మణులు తమ పిల్లలను బాగా చదివించాలని, తెలంగాణ ప్రభుత్వ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు అందిస్తున్న వివిధ పథకాలను అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని, తద్వారా మహిళలు సౌభాగ్య, భాగ్యవతులు కావాలని ఆకాంక్షించారు.

ఆకట్టుకున్న చిన్నారుల "మాక్ రైతుబజార్"

విక్రేతలుగా సందడి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

రైతుల వేశాధారణలో పాఠశాల విద్యార్థులు

హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త: పాఠశాల చిన్నారులు కొద్దిసేపు కూరగాయల విక్రయదారులుగా మారి వాటిలోని పౌష్టిక విలువలను చాటిచెప్పారు. రైతుబజారు తలపించే విధంగా అన్ని రకాల పండ్లు, కూరగాయాలను ప్రదర్శించడమే కాకుండా వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ విక్రయించిన తీరు అబ్బురపరిచింది. అచ్చం అమ్మకందారులు ఆహార్యంలో ..బేరమాడే కొనుగోలుదారులను సైతం మురిపించి మరిపించారు. ధరంకరం రోడ్‌లోని ఐరిస్‌ఫ్లోరెట్స్ పాఠశాలలో శనివారం చిన్నారులు నిర్వహించిన మాక్ రైతు బజార్ ఆకట్టుకోవడంతోపాటు ఆలోచింపజేసింది. పిల్లలు తమ ఇంటి నుంచి తెచ్చిన కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో స్టాల్‌ను ఏర్పాటు చేసి మార్కెట్‌గా మార్చారు. కొనుగోలుదారులుగా వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలు కూరగాయాలు గురించి చెబుతుంటే మురిసిపోయారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ విజీతా మాథుర్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే కూరగాయలు, పండ్లసాగు, వాటతిని విక్రయించే తీరు, వాటి ద్వారా అందే పౌష్టికాహారం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు మాక్ రైతుబజార్ నిర్వహించడం జరిగిందన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పడం కంటే నేరుగా చిన్నారులచే ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా తరగతని విషయ పరిజ్ఞానం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అరవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'బాలు-వంశీ-శుభోదయం' పురస్కారాలు-2022' ప్రదానం

చిక్కడపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త: వంశీ ఇంటర్నేషనల్(ఇండియా), లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో 'బాలు-వంశీ-శుభోదయం' పురస్కారాలు-2022' ప్రదానోత్సవ కార్యక్రమం 15న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహిస్తున్నట్లు వంశీ సంస్థ

ప్రజా సంగ్రామ యాత్ర వాల్‌పోష్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం : బొమ్మ శ్రీరామ్ చక్రవరి

హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంగనర్ ఎంపి బండి సంజయ్ చేపట్టిన ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ ఈనెల 15వ తేదీన కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేత, మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తెలిపారు. శనివారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ముగింపుసభ వాల్‌పోష్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించే ముగింపు యాత్రకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ప్రజలు పార్టీ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వినర్ జనగామ వేణుగోపాల్‌రావు,పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు,మండల అధ్యక్షుడు గుత్తికొండ విద్యాసాగర్‌రెడ్డి,అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి,లక్ష్మినారాయణ,కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్,కోమటి స్వర్ణలత,మ్యాదరబోయిన వేణుయాదవ్,నాయకులు సమ్మయ్య,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి బద్దిపడగ జైపాల్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బొల్లి శ్రీనివాస్,ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి కందుకూరి సతీష్,నాయకులు మల్లేశం,శ్రీను,అక్కు శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు అవసరం

నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న మంజులరెడ్డి

హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త : హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు ఎంతో అవసరం అని సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి అన్నారు. శనివారం సబ్‌కోర్టు మంజూరు కోసం న్యాయవాదులు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా న్యాయవాదులు నిర్వహిస్తున్న దీక్షకు మంజులరెడ్డితో పాటు జన అధికార సమితి జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తితో కలసి మద్దతు తెలిపారు.ఈ వారు మాట్లాడుతూ హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు ఎంతగానో అవసరం ఉందని ప్రస్తుతం ఉన్న సబ్‌కోర్టు హుస్నాబాద్‌కు 40కిలోమీటర్ల దూరంలో ఉందని,ఇక్కడే ఉంటే కక్షిదారులకు న్యాయ సేవలు సులభంగా అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ ప్రెసిడెంట్ మల్లేశం,కార్యదర్శి ఒగ్గోజు సదానందం, వైస్ ప్రెసిడెంట్ కన్నోజు రామకృష్ణ,సీనియర్ న్యాయవాదులతో పాటు మంజులక్క యువసేన సభ్యులు ఏగురి రవిందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అశోక్, శ్రవన్‌రెడ్డి,రాకేష్, శ్రీనివాస్,వంశీ, శ్రీకాంత్, అరవింద్, శేఖర్ పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

నిరసన తెలుపుతున్న వైఎస్ఆర్‌టిపి నాయకులు

హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం ఓర్వలేక పోతుందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలతో పాటు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు యాత్రకు అనుమతివ్వాలని హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద షర్మిల శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే అరకమంగా పోలీసులు అరెస్టు చేశారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకుని ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు తమ అధ్యక్షురాలు పాదయాత్రకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి, రమేష్, భాస్కర్‌రెడ్డి, జానకిరామ్‌రెడ్డి, వీరయ్య, రాజు, లక్ష్మారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం : గుర్రాల శ్రీనివాస్

పోస్టర్ అవిష్కరిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కోసం 28 ఏళ్లుగా పోరాటం చేస్తున్న పాలక వర్గాలలో మాత్రం చలనం రావడం లేదని టి.ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అవేదన వ్యక్తం చేశారు. ఈనెల 19న బిజెపి మోసాన్ని ఎండగాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మాదిగల లొల్లి ధర్నా సందర్భంగా ముద్రించిన వాల్ పోస్టర్‌ను శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించి మాట్లాడారు.బిజెపి అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి యేండ్లు గడుస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీవర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన బిజెపి 9 యేండ్లు గడిచిపోతున్న మాదిగలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. మాదిగల చిరకాల అంక్షనెరవేర్చకుండా చట్టబద్దత కల్పించడంలో మోసం చేస్తున్న చరిత్ర బిజెపికే దక్కుతుందన్నారు.ఇప్పటికైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్దత కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించకుంటే గ్రామ గ్రామాన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాదిగలు ఉద్యమాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్, రాజేందర్, భూమిగారి రాజేందర్, బొంబాయి వెంకన్న, లింగాల కృష్ణ, ఐరేని ముకుందం, బాలిగారి కృష్ణ పాల్గొన్నారు.

ఎర్రవల్లి సర్పంచ్‌కు సన్మానం

మర్కుక్, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ సర్పంచ్‌ను శనివారం సుప్రీంకోర్టు జడ్జ్ ఉమాకోహ్లే చేతులమీదుగా సన్మానించడం జరిగింది. హైద్రాబాద్‌లోని గచ్చిబౌలిలో గల నోవాటెల్ హోటల్‌లో జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సుకు ఎర్రవల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆహ్వానం రాగా ఆమె సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మిని సుప్రీంకోర్టు జడ్జ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కమిషనర్ సూపరింటెండెంట్ హరికిషన్ పాల్గొన్నారు.

జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న భాగ్యలక్ష్మి తదితరులు

రైతుల భూములు రైతులకే తిరిగివ్వాలంటూ

తోటపల్లి ప్రాజెక్టు భూములపై బిజెపి ధర్నా

బెజ్జంకి, డిసెంబర్ 10, ప్రభాతవార్త: 2007లో తోటపల్లి ప్రాజెక్టు పేరునా రైతుల నుంచి సేకరించిన భూములను యాథావిధిగా రైతులకే తిరిగివ్వాలని బిజెపి మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామశివారులో నిరుపయోగమైన రైతుల భూముల వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములందజేసిన రైతులతో కలిసి బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం సుమారు 1603 ఎకరాల వ్యవసాయ సాగు భూములను సేకరించి కేవలం 105 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు రీ డిజైన్ చేసి తోటపల్లి చెరువును అన్‌లైన్ రిజర్వాయర్‌గా తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందన్నారు. ప్రభుత్వం సేకరించిన సుమారు 1500 ఎకరాల భూమి సాగుకు నోచుకోక నియోపయోగంగా మారిందన్నారు. ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు అనుగుణంగా ఉండే కార్పోరేట్ విత్తనాల సంస్థకు భూములందజేసి ఇతర రైతులకందజేకపోవడంలో ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుందన్నారు. ప్రభుత్వానికి రైతుల ప్రేమ ఉంటే నిరుపయోగం ఉన్న భూములను రైతులకు అందించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని లేని ఎడల రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, అనిల్‌రావు, భూ బాధితులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

నియామక పత్రం అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా గడ్డం ప్రభాకర్

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 10 ప్రభాతవార్త: డీసీసీ కార్యాలయంలో శనివారం మెదక్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గడ్డం ప్రభాకర్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పార్టీ పదవుల్లో యువతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. పార్టీలో క్రమశిక్షణతో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ రాజలింగం, శ్యాంసుందర్, ఇస్మాయిల్, దాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ బీమా చెక్కులు అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త: ప్రజల కలను సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శివ్వంపేట మండలంలోని రెండు బాధిత కుటుంబాలకు రాజీవ్ గాంధీ ప్రమాద భీమా చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన పరికిబండ భాస్కర్, శివ్వంపేటకు చెందిన కొడకంచి హరిబాబుగౌడ్ కుటుంబాలకు 2 లక్షల చొప్పున భీమా చెక్కులు మంజూరు అయ్యాయి. హైదరాబాద్ నగరంలోని బోయిన్‌పల్లిలో గల గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బాధిత లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్, నాయకులు సత్యం, మనుదీప్, నిరంజన్, మల్లేష్, హరీష్ తదితరులు ఉన్నారు.

స్వాములకు అయ్యప్ప స్వామి విగ్రహం అందజేత

శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సన్నిధానంలో ఉంటున్న మాలాధారణ పొందిన అయ్యప్ప స్వాములకు స్థానిక మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్ కుమార్ గుప్త రూ.32 వేల వెలువ చేసే ముక్కంటి శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు స్వామి వారికి అలంకరించే సోమసూత్రం, సింహాసనం విరాళంగా అందజేయడం జరిగింది. తన తండ్రి స్వర్గీయ పులి మామిడి మల్లేశం గుప్త జన్మదినం సందర్భంగా కానుకగా అయ్యప్ప స్వాముల సన్నిధానంకు విగ్రహాన్ని అందజేసినట్లు స్రవంతి నవీన్ గుప్త మాట్లాడుతూ తెలిపారు. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు అందిరిపై ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రముఖ వేద పండితులు శ్రాస్తుల వామనశర్మ గురుస్వామి చేతుల మీదుగా మంత్రోచ్చరణల మధ్య అభిషేకాలతో పాటు ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సన్నిధానం గురుస్వాములు ఇసుగారి మల్లేష్, కె. సత్యనారాయణగౌడ్, క్యాసని వెంకటేష్, వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, కృష్ణాగౌడ్, ఇసుగారి రాము తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ మహేష్‌గుప్తను సన్మానిస్తున్న దృశ్యం

సంగమేశ్వర స్వామి ఆలయంలో జెడ్పీటీసీ పూజలు

శివ్వంపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త: పెద్దగొట్టిముక్కుల గ్రామ శివారులోనిశ్రీసంగమేశ్వర స్వామి ఆలయంలో జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, సర్పంచి చంద్రకళ శ్రీశైలంయాదవ్, ఎంపీటీసీ సభ్యులు సులోచన ధర్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని, దేవుళ్ల దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు మహేష్‌గుప్త మాట్లాడుతూ తెలిపారు. ఈ దేవాలయం అద్భుత పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతుందని, దేవాలయం మరింత అభివృద్ధికి తన పూర్తి సహకారాలు అందిస్తానని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం పెద్దగొట్టిముక్కుల, చెన్నాపూర్ గ్రామాల్లోని అయ్యప్ప స్వాములు శబరిమల వెళ్తున్న క్రమంలో అక్కడే జరిగిన ఇరుముడి కార్యక్రమంలో మహేష్ గుప్తతోపాటు ప్రజాప్రతినిధులు హాజరై అయ్యప్ప స్వాముల దీవెనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గోలిపల్లి హన్మంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రామచంద్రంగౌడ్, ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సామల వెంకటేష్, ప్రభాకర్, చెన్నాపూర్ రామాగౌడ్ పాల్గొన్నారు.

భగళాముఖి దేవాలయంలో హైకోర్టు న్యాయవాది పూజలు

భగళాముఖి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న శివకుమార్‌గౌడ్

శివ్వంపేట, డిసెంబర్10 ప్రభాతవార్త: దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా శివ్వంపేటలో నిర్మిస్తున్న శ్రీభగళాముఖి దేవాలయం(శక్తిపీఠం)లో శనివారం హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్‌గౌడ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. భగళాముఖి దేవాలయంలో పూజలు జరిపిస్తే కరుణా కటాక్షాలు లభిస్తాయని, అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ చెప్పారు. భగళాముఖి ట్రస్టులో తాను సభ్యునిగా ఉండటం వల్ల తన జన్మ ధన్యమైందని ఆయన అంటున్నారు. భగళాముఖి దేవాలయం అభివృద్ధి విషయంలో పూర్తి సహకారం అందించడానికి ముందుకు వచ్చినట్లు శివకుమార్‌గౌడ్ అన్నారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శివకుమార్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చాకరిమెట్ల దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ వర్మ, ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ, పురుషోత్తమ శర్మ, శ్రీవాత్సవ శర్మ తదితరులు ఉన్నారు.

విద్యుత్ బకాయిలు రైతులు చెల్లించాలి

-ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ

కొల్చారం, డిసెంబర్10 ప్రభాతవార్త:

ఈ నెల 31వ తేదీలోగా రైతులందరూ తమ వ్యవసాయ బోర్ల విద్యుత్ బకాయిలను చెల్లించాలని ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. మండలంలో 5,336 వ్యవసాయ బోర్ల కనెక్షన్లు ఉన్నాయని, మొత్తం 69లక్షల 456 రూపాలయ విద్యుత్ బకాయిలు ఉన్నట్లు ఆయన తెలిపారు. రైతులందరూ తమ వ్యవసాయ బోర్ల విద్యుత్ బకాయిలను రైతులు లైన్‌మెన్‌లకు చెల్లించి రసీదులు తీసుకోవాలని, లేనియెడల వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లను బంద్ చేయడం జరుగుతుంద న్నారు. అలాగే లింక్ సర్వీస్ కింద ఇంటి కనెక్షన్ తొలగించడం జరుగుతుంద న్నారు. రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులకు బకాయిలు చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ కోరారు.

పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న సిఎం కేసీఆర్ : ఎమ్మెల్యే

హుస్నాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త : పేదింటి ఆడబిడ్డకు సిఎం కేసీఆర్ పెద్దన్న అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన 196 మందికి రూ 1కోటి 96లక్షల 22వేల 736 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ రూపంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోస ం సంక్షేమ పథకాలు ఏర్పాటుచేయడం గొప్ప విషయమన్నారు. 2014 సంవత్సరానికి ముందు తమ బిడ్డలకు పెళ్లిల్లు చేయాలంటే అప్పుటు చేసేవారని,తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడ బిడ్డలకు మేనమామగా మారి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే టిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమపథకాలు పేదలకు ఆసరాగా నిలుస్తున్నాయని, కరోనా విపత్కర పరిస్థితిలో సైతం ప్రజా సంక్షేమానికే సిఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి లకావత్ మానససుభాష్,హుస్నాబాద్ తహశీల్దార్ గియాస్ ఉన్నిసాబేగం,హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవీందర్, పెరుక భాగ్యరెడ్డి, గోవింద రవి, బొల్లి కల్పన శ్రీనివాస్, బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిబీలునాయక్, కోహెడ ఎంపిపి కొక్కుల కీర్తిసురేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు నిమ్మరసం తాగిస్తున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు కావాలన్నది న్యాయపరమైన కోరిక

హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు చేస్తున్న దీక్ష న్యాయపరమైనదని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ కోర్టు ముందు సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు కావాలన్నది ఈ ప్రాంత ప్రజల న్యాయపరమైన కోరిక అని,గతంలోనే ఈవిషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు తెలిపారు.

సబ్‌కోర్టు విషయంలో సిఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారన్నారు. న్యాయవాదుల దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన అనంతరం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

శ్రీసంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు దంపతులకు అమ్మవారు ఎల్లవేళాల ఆరోగ్యమైన జీవితాన్ని ప్రసాదించి వారు చేపట్టే ప్రతి పనికి విజయం చేకూరాలని అమ్మవారిని వేడుకుంటూ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో హరీష్‌రావు శ్రీనిత దంపతులకు శుభం కలగాలని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు ఆదేశాలమేరకు బిఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి చైర్మన్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అలయ పాలక మండలి సభ్యులు గాదగోని సత్యంగౌడ్, కాముని ప్రభాకర్, కొమురవెల్లి కళ్యాణి, గ్యాదరి కృష్ణ, మధుసూదన్ శర్మ, బిఆర్ఎస్ నాయకులు నరేందర్, రాజు, మార్క భార్గవ్, అలయ అర్చకులు, సిబ్బంది శంకర్, వాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బజ్జకుంట సర్పంచ్ సరితారెడ్డిని పదవి నుంచి తొలగించాలి

డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ యాదగిరి

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 10,ప్రభాతవార్త: నల్గొండజిల్లా నార్కెట్‌పల్లి మండలం బజ్జకుంట గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త అదే గ్రామానికి చెందిన దళిత యువకుడు వాడకాల పరశురాములకు దళిత బంధు మంజూరు కాగా నాకు కమీషన్ ఇవ్వలేదని గ్రామస్తుల ముందు పంచాయతీ పెట్టి చెప్పుతో కొట్టడం సిగ్గుచేటని డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి మండిపడ్డారు. శనివారం సిద్దిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిఆర్ఎస్ సర్కారు హయాంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందన్నారు.సర్పంచ్ సరితారెడ్డిని వెంటనే పదవినుంచి తొలిగించాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని అధికారులకు కాకుండా ప్రజాప్రతినిధులకు అప్పగించడంతో పేద దళితులను మోసం చేస్తూ కమీషన్ ఇస్తేనే దళిత బంధు మంజూరు చేస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. దళిత బ ంధు పథకంతో దళితులకు దక్కేది అవమానమే తప్ప ఆర్థికంగా ఒరిగేది ఏమిలేదన్నారు. దళితులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వినియోగించుకోవడానికే దళితబంధు తెచ్చారని తెలిపారు. దళితులపై చిత్తశుద్ధి ఉంటే కలెక్టర్లద్వారా నేరుగా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. సర్పంచ్‌ని పదవి నుంచి తొలిగించడంతో పాటు సంఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చిన్నకోడూరు(నారాయణరావుపేట), డిసెంబర్ 10, ప్రభాతవార్త: పేద కుటుంబానికి చెందిన పెద్దదిక్కు కేశన్న కనకవ్వ మృతి చెందడంతో ఇద్దరు కుమారులు అనాథలయ్యారు.దీంతో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం బాధిత కుటుంబానికి బిఎస్పీ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి మంద పాండు ఆధ్వర్యంలో రూ.5 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంద పాండు మాట్లాడుతూ బిఎస్పీ బాధితులకు ఎల్లవేళలాల అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏటి అంజనే యులు,బండారి అశోక్, మాస అంజనేయులు, డాల్పిన్ శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎంఎన్ఆర్ ట్రస్ట్

రాయపోల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త : పేదలకు ఎంఎన్ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు అన్నారు. రాయపోల్ మండలం పడ్డేపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి శివ రాజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఎంఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మద్దుల నాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అంత్యక్రియలకు రూ. 5 వేలు తలారి నర్సింలు శనివారం వారికి అందజేసారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పోతరాజు రవీందర్, చంద రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సైనికునికి ఇంటి స్థలాన్ని కేటాయించిన సర్పంచ్

సైనికుడు వెంకటేష్‌కు తీర్మాన పత్రం అందజేస్తున్న దృశ్యం

ములుగు, డిసెంబర్ 10 (ప్రభాతవార్త): దేశ రక్షణలో సైనికునిగా పనిచేస్తున్న సింగన్నగూడ గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేష్‌కు గ్రామ సర్పంచ్ బాలకృష్ణ, సభ్యుల నిర్ణయం మేరకు వంద గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారు. శనివారం ములుగు పోలీస్‌స్టేషన్‌లో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎస్ఐ రంగ కృష్ణల



మల్లన్న జాతరలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

హుగ్గెల్లి మల్లన్న జాతరలో ఎమ్మెల్యే పూజలు

జహీరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త: మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో కొనసాగుతున్న శ్రీమల్లన్నస్వామి జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావుతోపాటు ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎంజి రాములు, సర్పంచ్ రాజు, నాయకులు రవికిరణ్, ఇజ్రాయిల్ బాబి, సత్యంముదిరాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన ప్రజాప్రతినిధులు

నాగల్‌గిద్ద ఎస్ఐ దశరథ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నాగల్‌గిద్ద, డిసెంబరు 10, ప్రభాతవార్త: నాగల్‌గిద్ద ఠాణాకు సంగారెడ్డి నుంచి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ దశరథ్‌ను శనివారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం ఠాణాకు చేరుకున్న కరస్‌గుత్తి సర్పంచ్ సంజీవరెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ రమేష్ పాటిల్‌లు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఠాణా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకరిస్తామని ఎస్ఐకి హామి చేశారు.

భీం ఆర్మీ పార్టీలో యువకులు చేరిక

యువకులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న సురేష్‌కుమార్

నారాయణఖేడ్, డిసెంబర్ 10 ప్రభాతవార్త: బీమ్‌ఆర్మీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సురేష్ కుమార్ అన్నారు. డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనతో తమ పార్టీ లక్ష్యమన్నారు. త్వరలో ఆయా మండలాల కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం దుద్‌గోండ, రాయిపల్లి, అబ్బెంద, తదితర గ్రామాలకు చెందిన యువకులు బీమ్‌పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహేష్, ప్రభాకర్, విజయ్, యాదగిరి, శ్రీకాంత్, సురేష్, సుధాకర్, మున్నా, కృష్ణ, నాయిం, జైస్వాల్, లక్కీ, శేఖర్, నాగరాజు, పండరి, గురు ఉన్నారు.

బస్తీ దవాఖానాను త్వరలో ప్రారంభిస్తాం

హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్

బస్తీ దవాఖానాను పరిశీలిస్తున్న చింతా ప్రభాకర్ తదితరులు

సదాశివపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త: రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు శనివారం సదాశివపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న ప్రారంభించుకునే బస్తీ దవాఖానాను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సదాశివపేట పట్టణానికి ఈ బస్తీ దవాఖానా మంజూరీ చేసినందుకు ముఖ్యమంత్రి కేసిఆర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావులకు పట్టణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలో ఇట్టి బస్తీ దవాఖానాను ప్రారంభించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సునిత, సుధాకర్, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ సిఐగా వెంకటేశ్

న్యాల్‌కల్, డిసెంబరు 10, ప్రభాతవార్త: జహీరాబాద్ రూరల్ సిఐగా ఎన్ వెంకటేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు రూరల్ సిఐగా బాధ్యతలు నిర్వహించిన భరత్‌కుమార్‌ను పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. బదిలీపై హద్నూర్ రూరల్ సిఐ కార్యాలయానికి చేరుకున్న వెంకటేష్ భరత్‌కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వచ్చిన వెంకటేష్‌కు హద్నూర్ ఠాణా ఎస్ఐ వినయ్‌కుమార్, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా జిడిపల్లి రవి

దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), డిసెంబర్ 10, ప్రభాత వార్త: నూతన అక్బర్‌పేటభూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షునిగా జిడిపల్లి రవిని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. నూతన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఎంపికైన రవిని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తను కలుపుకుని పనిచేస్తానన్నారు. పార్టీ ఆదేశాలమేరకు, పార్టీకి కట్టుబడి పని చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ పదవి బాధ్యతలు అప్పగించిన మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి, గ్రామాల సర్పంచులు పొతనక రాజయ్య, గుండ శంఖర్, ఎంపిటిసి మంద చంద్రసాగర్, నాయకులు దుబ్బరాజు, జిడిపల్లి కిషన్, జిడిపల్లి సురేష్, జిడిపల్లి శ్రీనివాస్, ఎల్కపల్లి స్వామి, బుచ్చయ్య, మధు, కుమ్మరి బాగులు, సురేష్ గౌడ్, చింతల కృష్ణ, నాయకులు ఉన్నారు.



బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

రైతుల గోసను తీర్చడానికే బిఆర్ఎస్

ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), డిసెంబర్ 10, ప్రభాతవార్త: బిజెపి పాలనలో దేశంలోని రైతులు అనేక విధాలుగా గోసపడుతున్నారని, దేశ రైతుల గోసను తీర్చాడానికి సీఎం కేసిఆర్ భారత రాష్ట్ర సమితిని ఏర్పాటు చేయ్యడం జరింగిందని మెదక్ ఎంపి కొత్త ప్రబాకర్ రెడ్డి అన్నారు. శనివారం అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పెర్క మమతమధు ఆధ్వర్యంలో రూ. 30 లక్షలకు పైగ నిధులతో పలు కుల సంఘాల భవనాలకు శంఖుస్థాపనతో పాటుగా భూంపల్లి గ్రామంలో రెండు అంగన్‌వాడి కేంద్రాలను ప్రారంభించి రీడింగ్ రూంని ఎంపి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కేసిఆర్ ఏ విధంగా నైతే అభివృద్ధి చేశారో ఆదే విధంగా దేశాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఎన్నికలకు మందు బిజెపి ప్రభుత్వం చేసిన హామీలను మరిచిపోయి చిలకపలుకులే తప్ప దేశ ప్రజల క్షేమం కోసం ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయడం లేదని ఆరోపించారు. బిజెపి పార్టీ కులాల, మతాలను రెచ్చగొట్టి అధికారం సాధించడం జరుగతుందన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక రకమైన సెంటిమెంట్‌తో పాలన చేస్తున్నారే తప్ప దేశంలో రైతుల సమస్యపై గాని మంచి నీటి సమస్యలపై పని చేయ్యడం లేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాక మందు తెలంగాణలో బీడు భూములు ఉండేవని తెలంగాణ వచ్చకే

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎంపి

కేసిఆర్ పాలనలో ఎక్కడ చూసిన పచ్చని పోలాలు మంచి వ్యవసాయమంతో రైతులు సు:ఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రపంచలంలోనే అత్యధికంగా జీవనదులు భారత దేశంలోనే ఉన్నాయని కాని బిజెపి ప్రభుత్వం నదులను, వ్యవసాయాన్ని వస్మరించిందని గమనించిన సిఎం కేసిఆర్ నేడు బిఆర్ఎస్ పార్టీని ప్రారంభించి దేశంలో అనేక లక్షలో ఉన్న బీడు భూములకు సాగునీరు అంధించి రైతులను ఆదుకునేందుకు కంకణం కట్టుకుందన్నారు. భవిష్యత్‌లో దేశంలో అన్ని రాష్ట్రల్లో పోటి చేసి అధికారం చేపట్టి దేశాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలనే సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునంధన్ రావు చేసిన హామీలను మరిచారని ఆరోపించారు. మోసపోతే గోస పడుతారని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపిపి గజ్జెల సాయిలు, జడ్పిటిసి సుకూరి లక్ష్మిలింగం, దుబ్బాక మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ, మిర్‌దొడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యనారయణ, పిఏసిఎస్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, ఆత్మకమిటి ఛైర్మన్ భాస్కర చారి, ఎంపిటిసిలు శ్రీనివాస్, ఉమరాణి, భాగ్యలక్ష్మి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్, నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, దుబ్బా రాజం, పర్పరాములు, నాయకులు పాల్గొన్నారు.

మెడ్వాన్ కార్యాలయంలో మానవహక్కుల దినోత్సవం

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 10, ప్రభాతవార్త: సంగారెడ్డి పట్టణంలోని మెడ్వాన్ కార్యాలయంలో శనివారం "మానవ హక్కుల దినోత్సవం" ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మన్ ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో స్థానిక మెడ్వాన్ కార్యాలయంలో గృహకార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపివో భరోసా దేవలక్ష్మి, మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపివో రత్నం మాట్లాడుతూ అందరికి సమాన హక్కులు, భాగస్వాములు కావాలని,అలాగే పిల్లలని సమానంగా చూడాలి, పిల్లలని బాగా చదివించండి, బాగా చదివితే మంచి గుర్తింపువస్తుందన్నారు. ఇండ్లలో పనిచేసే ప్రదేశాలలో హక్కులకు భంగం కలిగినట్లయితే మీరు హెల్ప్‌లైన్ నేబర్ 1098 అలాగే సకి భరోసా ఇలాంటి వారిని ఉపయోగించుకోవాలని అని తెలియజేశారు. భరోసా ప్రతినిధి దేవలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక వేధింపులు గాని, పిల్లలకు సంబంధించిన ఎట్టి సమస్యలైన ఈ భరోసా సెంటర్ ద్వారా సేవలు పొందాలన్నారు. మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అణగారిన, అనచివేతకు గురైన, వివక్షకు గురిఅవుతు వారి హక్కులకు భంగం కలుగుతున్న వాటినుండి రక్షణ పొందడం కొరకు ప్రభుత్వం మనవహక్కుల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. మనకు మనహక్కులు గురించి అవగాహన కలిగి, హక్కులకు భంగం కలిగినట్లయితే ఉచిత

మాట్లాడుతున్న మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి

న్యాయసేవాధికారసంస్థ, సహాయక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, దీంట్లో భాగంగా 108, 1098, 100 వీటిని వినియోగించుకోని స్వేచ్ఛగా, స్వాతంత్రంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ కో-ఆర్డినేటర్ స్వప్న, మెడ్వాన్ చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ ముజిబ్, మెడ్వాన్ సిబ్బంది, గృహకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీ

పరిగి డిసెంబర్10,ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా పరిగి మండలం లాక్నాపూర్ గ్రామం బిఆర్ఎస్ మండల పార్టీ తరుపున ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ...దేశం కోసమే తెలంగాణ రాష్ట్ర సమితిని భరత్ రాష్ట్ర సమితిగా నామకరణం చేయడం జరిగిందని, దేశంలో ప్రముఖ పాత్ర పోషించబోతుందని అబ్కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని తెలియజేశారు.దేశంలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలో కూడా అమలు చేసే విధంగా పని చేయాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంటుందని వచ్చే సంవత్సరం ఎన్నికలు జరుగుతాయని నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం అరవింద్ రావు,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,జడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ కుమార్,సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అశోక్ రెడ్డి,నాయకులు ప్రవీణ్ రెడ్డి, హన్మంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

పిసిసి జనరల్ సెక్రటరీగా ధారాసింగ్

తాండూరు డిసెంబర్10,ప్రభాతవార్త : పిసిసి జనరల్ సెక్రెటరీగా వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ జడ్పిటిసి దారాసింగ్‌ను నియమించారు.ఈ మేరకు రాష్ట్ర కమిటీ శనివారం నియామక పత్రాన్ని జారీ చేసింది.ఈ సందర్భంగా పలువురు కాంగ్రె స్ నేతలు అభినందనలు తెలిపారు.మరోవైపు పిసిసి జనరల్ సెక్రెటరీ గా నియమించడం పట్ల ధారాసింగ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గెకు సన్మానం

కొడంగల్,డిసెంబర్ 10ప్రభాతవార్త : ఏఐసీసీ అధ్యక్షులుగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గెను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు.శనివారం కర్నాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,వార్డ్ విజయ్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,పట్టణ అధ్యక్షులు కొడంగల్ నయ్యూం,అసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ,ఎంపీ రాహుల్‌గాంధీలతో సహకారం తో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గె సారథ్యంలో దేశంలో కాంగ్రేస్ పార్టీకి పూర్వ వైభవం రానుందన్నారు.ఇందుకు ఇటీవలే జరిగిన హిమాచ ల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ విజయం సాధించడమే నిదర్శ నమన్నారు.రానున్న రోజుల్లో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రేస్ పార్టీ తెలంగాణాలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

రేపు జోడిమెట్లలో బాలబాలికల కబడ్డీ ఎంపికలు

ఘటకేసర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: ఘటకేసర్ మండలం చౌదరిగూడ జోడిమెట్లలో ఈనెల 12న బాలబాలికలకు కబడ్డీ ఎంపికలు నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కాసాని వీరేశ్, జిల్లా కబడ్డీ ఇంచార్జ్ పి.తిరుమల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని జోడిమెట్ల సాయివాణి గ్రామర్ స్కూల్‌లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సబ్‌జూనియర్ బాల బాలికలకు కబడ్డీ పోటీలు జరుగుతాయని తెలిపారు. మేడ్చల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈఎంపికల్లో పాల్గొనే బాలబా లికల వయస్సు 16 సంవత్సరాల లోపు, బరువు 55 కిలోల లోపు ఉండాల ని, 2006 డిసెంబర్ 31 తర్వాత జన్మించి ఉండాలన్నారు. పోటీలకు హజర య్యే విద్యార్థిని విద్యార్థులు తమ ఆధార్‌కార్డు, స్కూల్ బోనాఫైడ్ వెంట తీసు కొని మైదానంలో నిర్వహకులకు అందజేయాలని, ఇతర వివరాలకు తిరు మల్‌రెడ్డి 9849590306, మల్లేశ్ 9390068408 లకు సంప్రదించాలని వారు సూచించారు.

మేడ్చల్ మండలంలో పర్యటించిన అమెరికా విస్కోసిస్ యూనివర్శిటీ పరిశోధకులు

మేడ్చల్, డిసెంబర్ 10. ప్రభాతవార్త ః రాష్ట్రంలో అమలవుతున్న పశు ఆరోగ్య సేవా సంచార వాహన పథకాన్ని అమెరికా విస్కోసిస్ యూనివర్శిటీ పరిశోధకులు పరిశీలించేందుకు మేడ్చల్ మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్శిటీకి చెందిన డాక్టర్ క్రిస్టోఫర్, డాక్టర్ కిత్‌లతో కూడిన బృందం మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో పర్యటించారు. గ్రామంలో సంచార వాహనం ద్వారా మూగజీవాలకు అందిస్తున్న సేవలు, జీవాలకు సోకుతున్న రోగాల గురించి తెలుసుకున్నారు. అక్కడి గ్రామ రైతలతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందిస్తున్నారని అడిగి సమాచారం సేకరించారు. కార్యక్రమంలో భాగంగా మూగజీవాలకు వైద్య సేవలు, వాటికి వచ్చే రోగాలను పరిశీంచి తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర 1962 ప్రాజెక్ట్ హెడ్ డాక్టర్ భాగెష్ విత్రా, షేక్ జాన్ షాహిద్, ప్రోగ్రాం మేనేజర్ సతీష్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ విఠల్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దేముల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ కన్నుమూత

పెద్దేముల్, డిసెంబరు 10, ప్రభాతవార్త: పెద్దేముల్ మండల పరిష త్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కుర్వ చంద్రశేఖర్‌కన్నుమూసినట్లు యంపిడిఓ లక్ష్మప్ప తెలిపారు. యాలాల మండలం అగ్గనూర్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ పెద్దేముల్ మం డల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ విధులు నిర్వహిస్తు న్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధపడుతున్న ఆయన విధులకు హజరవుతున్నట్లు తెలిపారు. శనివారం సెలవు కావడంతో ఇంట్లోనే ఉంటున్న ఆయన సాయంత్రం వేళ ఆరోగ్య పరిస్థితి విష మించి కన్నుమూసినట్లు యంపిడిఓ తెలిపారు.

రూ. 20 లక్షలతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ఝరాసంగం, డిసెంబరు 10, ప్రభాతవార్త: ఉత్తర అమెరికా సమితి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ అనురాధ రొండ్ల సహకారంలో మండలంలోని సిద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవన పునర్ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు గ్రామంలో ఎమ్మెల్యే ప్రత్యేకనిధులైన రూ.20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చిన ఎన్ఆర్ఐలను అభినందించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమణి సంగారెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, సర్పంచుల

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, విద్యాశాఖ చైర్మన్ అంజమ్మ, తస్యం ముదిరాజ్, సర్పంచులు కృష్ణ, బస్వరాజ్, నాయకులు నర్సింహులు, ఇజ్రాయిల్ బాబి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్, సభ్యులను సన్మానిస్తున్న ఎంపి

దుబ్బాక మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ, పాలక వర్గానికి సన్మానం

దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), డిసెంబర్ 10, ప్రభాతవార్త: దుబ్బాక మండల మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ చింతలజ్యోతికృష్ణ, వైస్ ఛైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, డైరెక్టర్లు సంద సిద్దిరాములు, మంతూరి ప్రమోద్ కుమార్, బొడొల్ల దేవరాజు, మాలోత్ బిక్యా, చిన్న సంజీవ రెడ్డి, కోల వెంకటస్వామి, మొహమ్మద్ ఖాలీల్, రుద్రారం లింగం, కొంగార కొండల్ రెడ్డి, కొనింటి సుధకార్, కాచం నాగరాజు, నల్ల శ్రీనివాస్‌లు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్యూలు జారిచేసింది. ఈ సందర్భంగా శనివారం అక్బర్‌పేటభూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతలజ్యోతికృష్ణ, పాలక మండలిని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని, అన్ని వేళలో రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.తమ నియమానికి కృషి చేసిన మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సిలు ఫారుక్ హుస్సెన్, వంటెర యాదవరెడ్డి, జడ్పిటిసి కడతల రవిందర్ రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మెథడిస్టు మైదానంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

మెథడిస్టు మైదానంలో ప్రీ క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

జహీరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త: పట్టణంలోని ఎమార్‌హెచ్ఎస్ పాఠశాలలోని మెథడిస్టు మైదానంలో శనివారం ప్రీ కిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రీ కిస్మస్‌ను పురష్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్ జాన్ వెస్లీ, ఇజ్రాయిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, టిపిసిసి సభ్యులు వై నరోత్తం, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అనంత్ నవీన్‌కుమార్, మోయిస్, రాయిపల్లి రామచందర్, జయరాజ్, రాజేందర్, ముస్తాక్, అర్గనైజర్ హర్ష, ప్రిన్సి, స్టీవ్నిత్ తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బోప్పాపూర్ గ్రామంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక, డిసెంబర్ 10, ప్రభాతవార్త: అక్బర్‌పేట్‌భూంపల్లి మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే రఘునంధన్‌రావు సొంత నిధులతో హైమాస్ లైట్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, అరిగె కృష్ణ, మాదవనేని భాను ప్రసాద్ రావు, అరిగె అంజనేయులు, మల్లా రెడ్డి, మంద అనిల్ రెడ్డి, చింత సంతోష్ కుమార్, పర్స శ్రీను, దుంపలపల్లి స్వామి, కే.శ్రీను, ఉన్నారు.

గీతమ్‌లో రెండు రోజులు డూడుల్ ఆర్ట్ వర్క్‌షాప్

పటాన్‌చెరువు, డిసెంబరు 10, ప్రభాతవార్త: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్‌లో ఈ నెల 15, 16వ తేదీలలో మండల ఆర్ట్ అండ్ డూడుల్ ఆర్ట్‌పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సస్టెయినబుల్ ఆర్కిటెక్చర్‌లో మాస్టర్స్,భారతీయ పర్యావరణ నిర్మాణ మండలి అక్రిడేసన్ పొందిన శ్రావ్య ఆరుగొండ రెండ రోజులు నిర్వహించే వర్క్‌షాప్‌లో ప్రధాన శిక్షకులుగా వ్యవహరిస్తారన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొనే ఆసక్తిగల విద్యార్థులు కాగితం, క్లిప్ ప్యాడ్, రూలర్, ప్రొట్రాక్టర్, కంపాస్, హెచ్ గ్రేడ్ సెన్సిల్స్, రంగు పెన్సిల్స్, పెన్నులు, గ్లిట్టర్ పెన్నులు లాంటి ప్రాథమిక వస్తువులను తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 08455-221432ని సంప్రదించాలని సునీల్‌కుమార్ వెల్లడించారు.

శబరిమాలకు వెళ్లేందుకు అయ్యాప్ప స్వాములకు బస్సు సదుపాయం

**సిర్గాపూర్, డిసెంబర్ 10 ప్రభాతవ